## విద్యుత్ కోతలపై భగ్గుమన్న బీజేపీ శ్రేణులు



2 లో



# మనం కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

గురువారం | 9 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 7


# కోటి రూపాయల వృధా మార్కెట్...!

- -రెండు సంవత్సరాలు పూర్తి
- - సొమ్ము వ్యవసాయ మార్కెట్‌ది... స్థలం మున్సిపాలీటీది
- - రెండు కలిపి కాంట్రాక్టర్‌కు అప్పగింత
- -భవిష్యత్తు ప్లానింగ్ లేని కట్టడం







హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 08,(మనం న్యూస్) : హుజూరాబాద్ కూరగాయల మార్కెట్ పనులు పూర్తయి రెండు సంవత్సరాలు అయిపోయాయి. మాజీ మంత్రి ఈటల రాజేందర్ చేతుల మీదుగా రెండు సంవత్సరాల క్రితమే ఘనంగా ప్రారంభోత్సవాలు జరిగాయి. కానీ ఎవరికి ఉపయోగం లేని నిర్మాణాలు ఎందుకు చేసినట్టో అని స్థానికులు విమర్శిస్తున్నారు. సుమారు రూ. 1.26 కోట్ల నిధుల ప్రజాధనం దుర్వినియోగం వెనుక ఎవరి హస్తం ఉందో.. ఎవరి లబ్ది కొరకు ఇలాంటి మార్కెట్‌ను నిర్మించారో సమాధానం చెప్పాలని ప్రజలు కోరుతున్నారు.

**ఆమ్దాని లేని వ్యవసాయ మార్కెట్....**

రైతు బజార్‌ల వాళ్ల భవిష్యత్తు కూరగాయల రైతు తరాలకు ఉపయోగపడుతుందని వ్యవసాయ మార్కెట్ నిధులలోంచి అంచనా సుమారు కోటికి పైగా నిధులు విడుదల చేసి మున్సిపల్ పరిధిలోని మార్కెట్‌లో నూతన వ్యవసాయ మార్కెట్ భవనం నిర్మించిన అంతగా ఆదరణకు నోచుకోలేదు. దీనివల్ల వ్యవసాయ మార్కెట్‌కు అందాని చిల్లిగవ్వ లేఉదు. సరిపడా మెయింటెన్స్ చార్జీలు కూడా రావడం లేదని తెలుస్తుంది.

**నిర్వహణ లోపం...** పట్టణానికి కూరగాయల మార్కెట్ అవసరం ఎంత ఉందో తెలుసు.. కానీ దాని భవిష్యత్తు పరిస్థితులు కూడా అంచనా వేయాల్సి ఉండగా హుటాహుటిన టెండర్లు, కాంట్రాక్టర్‌కు మార్కెట్ పనులు, మున్సిపల్ పాలకవర్గ అమోదాలు, వ్యవసాయ మార్కెట్ నిధులు ఒక్కసారిగా



మిగతా 2లో..

## జెడ్పీసీఈవోకు అభినందనల వెల్లువ



చిగురుమామిడి, ఫిబ్రవరి 08,(మనం న్యూస్) : జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణా దికారి ప్రియాంక కర్ణన్‌కు ఐఏఎస్ హోద కల్పించాన్ని హర్షిస్తూ బుధవారం చిగురుమామిడి మండల జెడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ జిల్లా కేంద్రంలోని జెడ్పీసీఈవో కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు.ఈ సందర్భంగా జెడ్పీసీఈవోకు పుష్పగుచ్ఛం అంధించి శుభాకాంక్షలు తెలిపారు.

## యాదగిరి బస్సు సర్వీసు ప్రారంభం

చిగురుమామిడి, ఫిబ్రవరి 08,(మనం న్యూస్) : యాదగిరి గుట్టలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయానికి కరీంనగర్ మీదుగా వయా హుస్నాబాద్, చిన్న ముల్కనూర్, చిగురుమామిడి, సుందరగిరి మీదుగా వెళ్లనున్న యాదగిరి బస్సు సర్వీసును బుధవారం జిల్లా కేంద్రంలో మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. ఉదయం 6 గంటలకు బస్సు కరీంనగర్ నుంచి బయల్దేరి యాదగిరి గుట్టకు 9.25 గంటలకు చేరుకుంటుందని, తిరిగి అక్కడి నుంచి 10 గంటలకు బయల్దేరి మధ్యాహ్నం ఒంటి గంటకు చేరకుంటుందని తెలిపారు. అలాగే రెండో ట్రిప్పు సైతం నడవనున్నట్లు తెలిపారు. బస్సు సర్వీసును ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని డీఎం ప్రణీత్ తెలిపారు.



# రోడ్డు నిబంధనలకు లోబడి వాహనాలను నడుపాలి



హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 08,(మనం న్యూస్) : రోడ్డు నిబంధనలకు లోబడి వాహనదారుల వాహనాలను నడుపాలని హుజూరాబాద్ ఏసీపీ వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని సిటి సెంట్రల్ ఫంక్షన్ హాల్‌లో వాహనదారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లో వాహనాలను నడుపరాదన్నారు. అతివేగం, అజాగ్రత్త మూలంగా అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, వాహనదారులు వాహనాలను నడిపే సమయంలో జాగ్రత్తగ ఉండాలన్నారు. వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ ఫత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు.అనంతరం రోడ్డు రక్షణ నియమాలను వివరించారు.ఈ కార్యక్రమంలో సీఐలు బొల్లం రమేష్, రామచందర్, సురేష్, ఎస్ఐ రాజన్న తదితరులు ఉన్నారు.

## ప్రతాపవాడ శివాలయం నూతన కమిటీ నియామకం



హుజూరాబాద్‌టౌన్,ఫిబ్రవరి 08,(మనం న్యూస్): పట్టణంలోని ప్రతాపవాడ శివాలయం నూతన కమిటీ ఎన్నిక బుధవారం జరిగింది. కమిటీ అధ్యక్షుడిగా ప్రతాప రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షుడిగా ప్రతాప శ్రీనివాస్, డైరెక్టర్లుగా ప్రతాప రవీందర్, కృష్ణ, రమేష్, శ్రీనివాస్, శ్రీనివాస్,అనిల్, కొమురవెల్లి శ్రీనివాస్, అనుమల సంజీవి, కాసర్ల శ్రీహరి, గోస్కుల రాజ్‌కుమార్, ముద్దం జీవన్‌లు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీని వార్డు కౌన్సిలర్ ప్రతాప తిరుమల్‌రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## నూతన కమిటీ నియామకం



హుజూరాబాద్‌టౌన్,ఫిబ్రవరి 08,(మనం న్యూస్) : పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శ్రీ విఘ్నేశ్వర ఆర్ఎంపీ పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా సంగెం ఐలయ్య, అధ్యక్షుడిగా కందగట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఎర్రోళ్ల సదానందం, కన్నబోయిన తిరుపతి, ప్రధాన కార్యదరిశగా చిలుకమారి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా చిందం రామరాజు, కోశాధికారిగా చింద్యాల కమల్‌సింగ్, గౌరవ సలహాదారులుగా అడ్డగట్ల కృష్ణమూర్తి, ధనుంజయ్, ఆర్గనైజింగ్ సెక్రటరిగా శనిగరపు పరమేష్, కార్యవర్గ సభ్యులుగా గొల్లపల్లి రమణాచారి, మామిడి రమేష్, కుసుమ రాజు, కొలిపాక జగదీష్, సబ్బని జగదీష్, అల్లి జగదీష్‌లు ఎన్నికయ్యారు.

# ఆల్ ఇండియా క్రికెట్ కప్ టోర్నమెంట్ ప్రారంభం

### టాస్‌వేసిన కేసీఆర్ సేవాదళం ఉపాధ్యక్షులు బొద్దుల లక్ష్మణ్

పెద్దపల్లి, ఫిబ్రవరి 08(మనం ప్రతినిధి): కేసీఆర్ సేవాదళం ఆద్వర్యంలో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా కప్ టోర్నమెంట్‌లో భాగంగా బుదవారం మ్యాచ్‌ను కేసీఆర్ సేవాదళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొద్దుల లక్ష్మణ్ టాస్‌వేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 17న సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్బంగా కేసీఆర్ సేవాదళం ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించామని తెలిపారు. ఈటోర్నమెంట్‌లో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 200జట్లు పాల్గోంటాయన్నారు. గెలుపొం దిన జట్టుకు మొదటి బహుమతిగా రూ.1లక్ష రూపాయలు, రెండవ బహుమతిగా రూ.50వేలు అందించడం జరుగుతుందని పేర్కోన్నారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని స్థాపించి దేశ రాజకీయాలలో ముఖ్య భూమిక పోషించి ప్రధానమంత్రి కావాలని,వారు చేసే పోరాటంలో కేసీఆర్ సేవాదళం దేశవ్యాప్తంగా పనిచేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో బీసీసీఐ ప్రతినిధులు, ఎంపైర్లు, వివిధ ప్రాంతాలకు చెందిన కేసీఆర్ సేవాదళం సభ్యులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ కోతలపై భగ్గుమన్న బీజేపీ శ్రేణులు

చిగురుమామిడి,ఫిబ్రవరి 08,(మనం న్యూస్) : అప్రకటిత విద్యుత్ కోతలను నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలో ని సుందరగిరి అంబేద్కర్ చౌక్ వద్ద హుస్నాబాద్-కరీంనగర్ ప్రధాన రహదారిపై బీజేపీ శ్రేణులు నిరసనకు దిగారు.ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి స్వచ్ఛమైన 24 గంటల కరెంట్ ఇస్తున్నట్లు గొప్పలు చెబుతుంటే... క్షేత్ర స్థాయిలో మాత్రం పరిస్థితి విభిన్నంగా ఉందన్నారు. 24 గంటలు ఇస్తామని చెప్పుకుంటున్న కనీసం.. పది గంటలైనా కరెంట్ ఇస్తున్నారా అని ప్రశ్నించా రు. కరెంట్ కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నార న్నారు. కరెంట్ లేకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇదేమిటాని విద్యుత్ శాఖాదికారులను అడిగితే పై నుంచే విద్యుత్ కోతలు ఉన్నాయంటూ వారు సమాధానం ఇస్తున్నారన్నారు. రైతాంగానికి నాణ్యమైన విద్యుత్‌ను వెంటనే సరఫరా చేయాలన్నారు.ఈ నిరసనలో నాయకులు దుడ్డేల లక్ష్మీనారాయణ, పైడిపల్లి శ్రీనివాస్, బోనాల మోహన్, మంద దేవేందర్, వంగర మల్లేశం, గుల్ల కిష్టయ్య, బోయిని వంశీకృష్ణ, కంది శంకర్, వడియాలు, రవీందర్‌రెడ్డి, ఇనుగాల సంపత్‌రెడ్డి, పొలావేని సంపత్, మామిడి వెంకటేష్, పిల్లి తిరుపతి, నిమకంటి రమాకాంత్‌రెడ్డి, వెంకటేశం, గుల్ల సంపత్, గుల్ల సాయికృష్ణ, దామ శ్రీనివాస్, దామ శివ, నవీన్ తదితరులు ఉన్నారు.

## గుండె జబ్బుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### గ్రామీణ వైద్యులు సత్యనారాయణ



వీణవంక-ఫిబ్రవరి08, మనంన్యూస్ః గుండె జబ్బుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండలంలోని కిష్టంపేట గ్రామీణ వైద్యులు డా॥ దాసరి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇ టీవల కాలంలో గుండె జబ్బులతో అకస్మాత్తుగా మరణించేవారి సంఖ్య పెరిగిందని, అందులో యువత ఎక్కు వగా ఉండడం ఆందోళనకరమైన విషయమని అన్నారు. శా రీరక శ్రమలేకపోవడం,చిన్న ఆరోగ్య సమస్యకు అధిక మోతా దుగల మాత్రలు వాడడం, జంక్‌పుడ్ తీసుకోవడం, సరియై న సమయానికి నిద్రపోకపోవడం, మాంసాహారం ఎక్కువగా తినడం, శరీరంలో కొవ్వు నిల్వలు పేరుకుపోవడం, బిపి పెరగడం, అధికంగా మద్యం సేవించడం, మితిమీరిన ఆలో చనలు, తదితర కారణాల వల్ల చాలా మంది గుండె జబ్బుల బారిన పడుతున్నారని అన్నారు.సరియైన ఆహార నియమాలు పాటించాలని, నిత్యం కొంత సమయం కేటాయించి వ్యాయామం తప్పని సరిగా చేయాలని, జంక్‌ఫుడ్ లో హానికారకమైన రంగులను వాడడం వలన అనారోగ్యబారిన పడే అవకాశం ఉందని వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించారు.

# కోటి రూపాయల వృధా మార్కెట్..!



మొదటి పేజీ తరువాయి.....

సమకూర్చి పనులు పూర్తి చేశారు. కానీ ఫలితం శూన్యం, భారీగా నిర్మాణం చేసి పప్పులో కాలేశారు. అక్కడ ఉన్న విస్తీర్ణన్ని బట్టి అంచనాకు రాలేదు. అక్కడ కావాల్సింది కూరగాయల వా ల్లకు చిన్నపాటి షెడ్డు కాగా పాలిస్ స్టోన్‌తో బ్లాక్‌లు వేసి భవనం నిర్మిం చారు. ఇరుకుగా ఉందని, పార్కింగ్ స్థలం లేదని, జనం రావడం మానేశా రు. పైగా రైతులకు కేటాయించాలని కొందరు, వ్యాపారస్థులకు కేఆయించా లని క ఒందరు రాజకీయం చే సేసరికి వ్యాపారస్తులు, రైతులు జమ్మికుంట రోడ్డు వైపు వ్యాపారాలు కొనసాగిస్తు న్నారు. ఉదయం వేళలో కుక్కల, పందుల స్వైర విహారం రాత్రి వేళ తాగుబోతుల అడ్డాగా మారిన మార్కెట్ పరిస్థితులపై అసాంఘీక కార్యకలాపాల స్థావరంగా మారింది. ఇక పట్టణంలో నూతనంగా ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ స్థలంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు కొనసాగడంతో ఇక ఈ మార్కెట్ పరిస్థితి ఇంతే అనే నిట్టూర్పుతో అక్కడి ప్రజానీకం అంటున్నారు. పట్టణ వాసులు పెరిగారనే వంకతో కూరగా మార్కెట్ రైతు బజార్ పేరిట నిర్మాణం పూర్తయి, రెండోది ప్రారంభ దశలో ఉంది. మున్సిపాలిటీ వాటి నిర్వహణలో ఏ మాత్రం శ్రద్ధ తీసుకుంటుందనేది ప్రశ్నార్థకం. కాంట్రాక్ట్ పనులు చేజక్కించుకోవడం, మున్సిపల్‌కు రావాల్సిన తైబజార్ పనుల్నపై ఉన్న ఆసక్తి ఇకనైనా రైతులపై ఉంచాలని పలువురు విమిర్శిస్తున్నారు.

### ఎండకు ఎండుతూ... వానకు తడుస్తూ..

కూరగాయల రైతులు వాతావరణాన్ని బట్టి ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ నిత్యం ఎన్నో వ్యయ ప్రయాసలకు ఒర్చుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. మార్కెట్ అన్ని హంగులు ఉండి కూడా ఇలా రోడ్లపైన అమ్మకాలు జరగడానికి కారకులైన వారు సిగ్గుపడాల్సిన సమాజంలో మనం కొనసాగుతున్నాము. రైతులు పండించిన కూరగాయల పంటలకు న్యాయం చేసేందుకు రైతు బజార్లు ఉన్నట్లు ప్రభుత్వాలు చెప్పకొస్తున్న నిర్మించిన రైతు బజార్లు ఎవరికి మేలు చేస్తున్నాయి. కూరగాయల రైతులు ఎందుకిలా రోడ్డున పడుతున్నారన్నది ఆలోచించాల్సిన విషం. నిర్వహణ లో పం కారణంగానే పల్లెల నుంచి వచ్చే రైతులకు అన్యాయం జరుగుతుందని పలువురు విమర్శలు గుపిస్తున్నారు.

## రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కందుకూరి ప్రకాష్ రావు



సుల్తానాబాద్,ఫిబ్రవరి 08 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సుల్తానాబాద్‌కు చెందిన కందుకూరి ప్రకాష్‌రావు (పెద్దన్న)ను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు వింజమూర్తి రాఘవచారి,ప్రధాన కార్యదర్శి చేపూరి వెంకటస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్వర్ణకార సంఘంకు చేస్తున్న గుర్తించి వీరిని ఈ పదవిలో నియామకం చేసినట్లు అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్వర్ణకార సంఘ భవనంలో జరిగిన పెద్దపల్లి జిల్లా మొట్టమొదటి పాలకవర్గ సమావేశంలో నూతనంగా నియమితులైన కందుకూరి ప్రకాష్‌రావుకి పెద్దపల్లి జిల్ల అధ్యక్ష కార్యదర్శులు,పాలకవర్గం నియామక పత్రం అందజేసి శాలువతో సత్కరించి సన్మానించారు. రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించిన అధ్యక్షులు వింజమూరి రాఘవాచారికి,ప్రధాన కార్యదర్శి చేపూరి వెంకట స్వామికి ఈ సందర్భంగా ప్రకాష్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రంగు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు రాజు,జిల్లా గౌరవ అధ్యక్షులు బసవపాత్రుని వెంకట నరసయ్య, జిల్లా కోవాధికారి కనపర్తి భాస్కరచారి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపర్తి నరహరి,పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు విజయగిరి శ్రీనివాస్ తదితర జిల్లా ముఖ్య నాయకులు పాల్గొని అభినందించారు.

# మెళుకువలు పాటిస్తే వంట గ్యాస్ ప్రమాదాల నుండి దూరం




## - గ్యాస్ వాడకం పై అవగాహన
## -ఉమ్మడి జిల్లా అగ్నిమాపక అధికారివెంకన్న

కరీంనగర్, ఫిబ్రవరి 08(మనంన్యూస్): గ్యాస్ వాడకందారులు కొన్ని మెళుకువలు పాటిస్తే వంట గ్యాస్ ప్రమాదాల నుండి దూరం కావొచ్చని ఉమ్మడి జిల్లా అగ్నిమాపక అధికారి వెంకన్న సూచించారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్స్ లో జరిగిన ఇండేన్ పంపిణీదారుల డెలివరీ సిబ్బందికి నిర్వహించిన 'మెగా నవచేతన' శిక్షణ శిబిరంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.అగ్ని ప్రమాదాలు జరిగే సమయంలో జాతీయ విపత్తు నివారణ సంస్థ ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు.తరచూ గ్యాస్ లీకేజి వల్ల జరిగే అగ్ని ప్రమాదాల గురించి సమాచారం అందగానే ప్రాణనష్టం జరుగకుండా తమ శాఖ క్రియాశీలకంగా వ్యవహరిస్తుందని తెలిపారు. '0'రింగులో ఏర్పడే లోపం వల్ల గ్యాస్ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. డెలివరీ సిబ్బంది సిలిండర్ అందించే సమయంలో ముందస్తు తనిఖీలు నిర్వహించాలని ఇందులో సీలు తీసి ఓ రింగు ,పిన్ స్థితి గమనించడం,సిలిండర్ తూకం వేయడం లాంటి చర్యలతో పాటు సురక్ష రబ్బరు ట్యూబ్ వాడే విధంగా ప్రోత్సహించాలని కోరారు.ఈ సందర్భంగా గ్యాస్ లీకేజి వల్ల మంటలు వ్యాపించినపుడు అరికట్టడానికి తీసుకోవలసిన చర్యలపై డెమో నిర్వహించారు.ఐఓసియల్ కరీంనగర్ విక్రయ అధికారి అలోక్ రెడ్డి మాట్లాడుతూ డెలివరీ సిబ్బంది నూతన ఉత్తేజాన్ని నింపేందుకు నవచేతన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ముఖ్యంగా వంటగ్యాస్ వాడకం భద్రతలపై డెలివరీ సిబ్బందికి షో రూం సిబ్బందికి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా నాలుగు వందల మంది డెలివరీ సిబ్బంది పాల్గొన్నారని వివరించారు.సురక్ష రబ్బరు ట్యూబును విధిగా వాడాలని కాలపరిమితి ఐదు సంవత్సరాలుగా వుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోరాష్ట్రఎల్పిజి సంఘం కార్యదర్శి శ్రీ చరణ్ ,జిల్లా అగ్నిమాపకాధికారి పరమేశ్వర్, సీనియర్ ఇండేన్ డీలర్లు బొమ్మ రాధక్రిష్ణ,రాంరెడ్డి,గట్టు రాజయ్య, ప్రవీణ్,భాగ్యలత,భాస్కర్,గడ్డం వేణు,మిరాజ్,ప్రదీప్,భవానీ, మేనేజర్లు రాము,దేవేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడిన 60 మంది వాహనదారులు



కరీంనగర్ బ్యూరో,ఫిబ్రవరి08( మనంన్యూస్): కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ లోని కరీంనగర్ రూరల్, హుజురాబాద్, ట్రాఫిక్ డివిజన్ లలో మంగళవారం రాత్రి నిర్వహించిన ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ లో 60 మంది వాహనదారులు పట్టుబడ్డారు. వీరిని కుటుంబసభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి కోర్టులో హాజరుపరుచనున్నారు.పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు ప్రత్యక్ష్య పర్యవేక్షణలో మంగళవారం నాడు రాత్రి 8గంటల నుండి 11 గంటల వరకు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ లను నిర్వహించారు. నగరంలోని బద్దం ఎల్లారెడ్డి విగ్రహం, అంబేద్కర్ స్టేడియం, ఆర్టీసి ఆసుపత్రి, వివేకానందనగర్, మంచిర్యాల చౌరస్తాలో జరిగిన తనిఖీలను పోలీస్ కమీషనర్ పరిశీలించారు. కమీషనరేట్ లోని కరీంనగర్ రూరల్ డివిజన్ లో 22, ట్రాఫిక్ డివిజన్ లో 31, హుజురాబాద్ డివిజన్ లో 07 గురు వాహనదారులను పట్టుకున్నారు. పోలీసులు బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో ఈ తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఎల్ .సుబ్బారాయుడు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపుతుండటం వల్ల జరుగుతున్న ప్రమాదాల ను గుర్తించి వాటిని నియంత్రించేందుకు ఈ తనిఖీలను నిర్వహించామన్నారు.ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలకు అన్నివర్గాలాప్రజలు తమవంతు సహకారం అందజేస్తున్నారని తెలిపారు.

## అక్రమ అరెస్టులు అసెంబ్లీ ముట్టడిని ఆపలేవు

కొత్తపల్లి, ఫిబ్రవరి 8 (మనం న్యూస్ ): యాదవ హక్కుల సమస్యల పరిష్కారం కోసం బుధవారం చేపట్టిన అసెంబ్లీ ముట్టడిని అక్రమ అరెస్టుల ద్వారా ఆపలేరని కరీంనగర్ జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బండి మల్లన్న యాదవ్ హెచ్చరించారు. బుధవారం అసెంబ్లీ ముట్టడికి వెళతారని పోలీసులు యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బండి మల్లన్న యాదవ్ ను కరీంనగర్ రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకుని నిర్బంధించారు. ఈ సందర్భంగా బండి మల్లన్న యాదవ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మా న్యాయమైన కోరికలను పరిష్కరించుటకు కృషి చేయాలన్నారు. ఏ ప్రభుత్వమైతే యాదవుల సమస్యలకు మద్దతు తెలుపుతుందో వారికే మా పూర్తి సహాయ సహకారాలు భవిష్యత్తులో ఉంటాయని ఆయన అన్నారు. లేకుంటే యాదవుల సత్తా ఏంటో రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పి తీరుతామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం తలుచుకుంటే మా కోరికలను నెరవేర్చడం చిటికెలో పని అని ఆయన అన్నారు. యాదవుల కార్పొరేషన్ ఏర్పాటుతోపాటు ఎస్ ఎన్ టి రిజర్వేషన్, గొర్లకు బదులుగా నగదు బదిలీ, అలాగే గొర్ల కాపరులకు పింఛన్ ఏర్పాటు, సహకార సంఘం ఎన్నికలు లాంటివి న్యాయమైన డిమాండ్లనీ వాటిని వెంటనే తీర్చాలని డిమాండ్ చేశారు.

## జెఇఇ మెయిన్స్ మొదటి విడత పరీక్ష ఫలితాల్లో అల్ఫోర్స్‌కు పర్సంటైల్ పంట




కరీంనగర్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్)ః బుధవారం ప్రకటించిన ఐఐటి జెఇఇ మెయిన్స్ మొదటి విడత పరీక్ష ఫలితాల్లో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీల్లో అద్భుత ప్రతిభతో జాతీయస్థాయిలో పర్సంటైల్ సాధించారు. కళాశాలలకు చెందిన ఏ. ఇషాంత్ రెడ్డి 99.810 పర్సంటైల్‌తో అగ్రస్థానంలో నిలువగా, అర్.సుహాషిత 99.66, యమ్.చిన్మయ్ 99.58, యమ్. అభిరామ్ 99.55, ఎస్.ప్రణతి 99.29, వి.వేణుగోపాల్ 99.23, పి.నిషాంత్ 99.07 , ఏ.సంపత్ 99.06, బి. రోషి 98.76. ఎస్. సాయిచరణ్ 98.75, కె.శశిప్రీత్‌రెడ్డి 98.63, డి. వివేకవర్ధన్ 98.39, ఎస్.ఉజ్వల్ 98.24, అర్. చేతన 98.24, ఎల్.సాయితేజ 98.15, టి.అనుధీప్ 98.13, జి.సుసుమ్నాదేవి 97.86, ఏ.చందన శ్రీ 97.72, కె.లాహొటి 97.67, అలియా నస్రీన్ 97.45, వి.శ్రీహర్ష 97.43,ఏ. అక్షయ 97.41, ఇ.అన్విత్ సాయి 97.25, సి.హెచ్.సుమిత్రాదేవి 97.17 పర్సంటైళ్లు సాధించారు. అనేక మంది విద్యార్థులు 90 ఆపైన పర్సంటైల్ సాధించడం విశేషం. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రెండవ విడత ఫలితాల్లో కూడ తమ విద్యార్థులు అఖండ విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పటిష్ట ప్రణాళికతో విద్యాభోధన, పర్యవేక్షణ, విద్యార్థుల నిరంతర కృషి వల్ల ఇంతటి ఘనవిజయం సాధించినట్లు తెలిపారు. రాబోయే ఐఐటి అడ్వాన్స్, నీట్, ఎంసెట్‌లో కూడా తమ విద్యార్థులు అద్భుత ర్యాంకులు సాధించనున్నారన్నారు. ఈ సందర్భంగా ఐఐటి మెయిన్స్ ఫలితాల్లో అద్భుత పర్సంటైల్ సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## శాతవాహన యూజీ ఫలితాలలో వాణీనికేతన్ విద్యార్థుల ప్రభంజనం




కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి08 (మనంన్యూస్)శాతవాహన యూని వర్సిటీ ప్రకటించిన డిగ్రీ 4,5వ సెమిస్టర్ ఫలితాలలో వానినికేతన్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.5వ సైన్స్ విభాగంలో టి.నవ్య 9.08, సుహానా 8.78, డి. శ్రావణి 8.68, డి.సౌమ్య మిశ్రా 8.6,జె.దర్శిని 8.57 , కామర్స్ విభాగంలో కే.పూజిత 8.65, ఎం. శ్రావణి 8.63 ,ఏ.ఉమాదేవి 8.52 , ఆరట్స్ విభాగంలో నందు కుమార్ 8.5 ఎస్‌జిపిఎలు సాధించారు.3వ సెమిస్టర్ సైన్స్ విభాగంలో ఎం.వైష్ణవి 9.14 ,టి. శిల్ప 8.89, ఈ. అర్చన 8.7, ఏ. హర్షిని 8.44, కామర్స్ విభాగంలో ఎం.మెహసిన్ అహ్మద్ 8.34, అభిలాష్ 8.27, ఐ.అనూష 8.13,ఆరట్స్ విభాగంలో కె. మౌనవ్య 9.58, డి.శ్రీవర్ష 8.86, ఈ.శివాని 8.2 ఎస్‌జిపిఎ సాధించారు. 146 మందికి 8.0 మరియు ఆపైన అధిక ఎస్‌జిపిఎలు యూనివర్సిటీ స్థాయిలో సాధించారు. అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల సెక్రెటరీ కరస్పాండెంట్ ఐ.దీపిక , కళాశాల ప్రిన్సిపల్ డి.వేణుగోపాల్ రెడ్డి ,అధ్యాపకులు అభినందించారు.

## 'తడి పొడి పద్ధతిలో వరి సాగు తో అధిక లాభం



ఇల్లందకుంట, ఫిబ్రవరి08(మనం న్యూస్): తడి పొడి పద్ధతిలో వరి సాగుతో అధిక లాభం చెందడం జరుగుతుందని రైతులకు ఎంతో మేలు అని దీని ద్వారా అధిక దిగుబడులు వస్తాయని క్లస్టర్ అధికారి కొండల్ రెడ్డి కోఆర్డినేటర్ దేవరావు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో కనగర్తి గ్రామపంచాయతీ ఆవరణలో పద్మపాని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తడి పొడి సాగు నీటి యజమాన్యం పై రైతుల అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొలంలో నీరు పెట్టడం ఆరబెట్టడం పద్ధతులను అవలం బించడం ద్వారా వరి సాగులో నుంచి నీటి వినియోగం తగ్గుతుందని తెలిపారు. వాతావరణ కాలుష్య కారకమైన మీథేన్ వాయువు విడుదల కూడా ఈ పద్ధతిలో తగ్గుతుందన్నారు. ఈ విధానంలో వరి సాగు చేయడం ద్వారా వేరువ్యవస్త బాగా అభివృద్ధి చెంది చేను కింద పడిపో కుండా ఉంటుందన్నారు. చీడపీడల బెడద తగ్గుతుందని తెలిపారు. రైతులు యజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. సమావేశం లో గ్రామ సర్పంచ్ మట్ట రజిత ,వాసుదేవ రెడ్డి, పద్మపాని స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ ఇంగ్లేదేవరావు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్ ఫిబ్రవరి08( మనంన్యూస్)నగరంలోఫ్రెండ్స్ క్రికెట్ టోర్న మెంట్ ఆధ్వర్యంలోఐదు రోజుల పాటు జరిగే క్రికెట్ పోటీలను కాంగ్రెస్ నగర అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆటలపోటీల వల్ల యువతకు ఆత్మస్తైర్యంతో పాటు క్రమశిక్షణ అలవడుతుందని పేర్కొ న్నారు. మహమ్మద్ ఖాజా నాయబ్ ఆధ్వర్యంలో పోటీలు జరుగుతు న్నాయన్నారు, ఈ కార్యక్రమంలో గుండాటీ శ్రీనివాస్ రెడ్డి, షేక్ శేహెన్ష, ఎం డి అశ్రఫ్, మాసుం ఖాన్,సిరాజొద్దీన్, కమల్, ఇమామ్ పాల్గొన్నారు.

### వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి

# కళ్యాణ మహోత్సవం

### పాల్గొన్న జె ఎన్ సునీత వెంకట్



కోరుట్ల ఫిబ్రవరి 8 (మనం న్యూస్ )కోరుట్ల పట్టణం లోని 32వ వార్డు రవీంద్ర రోడ్డు లోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం లో స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి, ఎల్లమ్మ గుడి కల్యాణ మహోత్సవంలో ముఖ్య అతిధిగా బీజేపీ నియోజకవర్గ నాయకురాలు జె ఎన్ సునీత వెంకట్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక నాయకులు, బిజెపి కార్యకర్తలతో కలిసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఐటీ సెల్ నాయకులు ఇట్యాల నవీన్ కుమార్, కౌన్సిలర్ మాడవేణి నరేష్, కొండ్రికర్ల సర్పంచ్ శంకర్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి సాడిగే మహేష్, సిరికొండ సురేష్, నరేష్, బాలరాజు, ప్రశాంత్ ప్రణయ్, నాగేంద్ర, చిన్న నర్సయ్య, నాయాన్, శ్రీకాంత్, లచ్చి, లక్ష్మి నర్సయ్య, నవీన్, అర్జున్ ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

### ఎంపీపీ కేతిరెడ్డి వనిత-దేవేందర్ రెడ్డి

తిమ్మాపూర్, ఫిబ్రవరి 8(మనం న్యూస్): ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసు కోవాలని తిమ్మాపూర్ ఎంపీపీ కేతిరెడ్డి వనిత-దేవేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహత్మనగర్ గ్రామంలోని నూతన గ్రామ పంచాయతీ కార్యాల యంలో బుధవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని తిమ్మాపూర్ ఎంపీపీ కేతిరెడ్డి వనిత-దేవేందర్ రెడ్డి, సర్పంచ్ జక్కని శ్రీవాణి- రవీందర్ లతో కలిసి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసు కోవాలని, చూపులో ఏమైనా ఇబ్బందులు ఉంటే కంటి పరీక్షలు చేయించి, అద్దాలు ఉచితంగా పరీక్ష కేంద్రం వద్దనే ఇస్తారని, అవసరమైతే ఆపరేషన్ కూడా ప్రభుత్వమే ఉచితంగా చేయిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మడుపు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు అడిచెర్ల లక్ష్మి-సత్యనారా యణ, ఎర్రం సాగర్, గూడ తిరుపతి, ఎడ్ల వెంకట్ రెడ్డి, కొండ్ర రాజేశ్వరి, మాశెట్టి మౌనిక - శివ కృష్ణ, రాచపల్లి సరిత-దుర్గ ప్రసాద్, మాతంగి పరమే శ్వరి-రవీందర్, కో- ఆప్షన్ సభ్యులు మన్నే జయ చందర్, కేతిరెడ్డి ఎల్లారెడ్డి, గాలిపెల్లి తేజశ్రీ, ఎంపిడిఓ రవీందర్ రెడ్డి, ఎంపీఓ కిరణ్, డా. ప్రణవ్, ఏఎన్ఎం కవిత, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, ప్రజలు, సిబ్బంది, తదితరులు, పాల్గొ న్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



హుజూరాబాద్‌రూరల్ ,ఫిబ్రవరి 08,(మనం న్యూస్) : మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ మొలుగూరి సాంబయ్య గుండెపోటుతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని బుధవారం ఎంపీపీ రాణి సురేందర్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందించి, ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఈమె వెంట మాజీ ఎంపీటీసీ సదానందం తదితరులు ఉన్నారు.

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ

# ఎస్ఎఫ్ఐ రాస్తారోకో

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయని నిరసిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ రాజన్న సిరిసిల్లా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయని, విద్యను బహుజన, బడుగు, బలహీన, మధ్యతరగతి, పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మారుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 45లక్షల 3 వేల 97 లక్షల కోట్ల బడ్జెట్‌లో కేవలం 1.12 లక్షల కోట్లు మాత్రమే విద్యారంగానికి కేటాయించడం విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడమేనన్నారు. గత సంవత్సర బడ్జెట్ కంటే కేంద్ర బడ్జెట్ ఈ సంవత్సరం 7.5 శాతాన్ని పెంచినప్పటికీ విద్యా రంగానికి కనీసం ఒక శాతం కూడా మొత్తం బడ్జెట్ నుండి కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంప్రవేశపెట్టిన మొత్తం 2.90 లక్షల కోట్ల బడ్జెట్‌లో విద్యారంగానికి 19వేల కోట్లను మాత్రమే కేటాయించిందని, గత ఏడాది కేటాయించిన మొత్తం బడ్జెట్ కంటే ఈ సంవత్సరం కేటాయించిన మొత్తం బడ్జెట్ 1.3 శాతం పెరిగినప్పటికీ విద్యారంగానికి మాత్రం పెరిగినటువంటి బడ్జెట్ కి అనుగుణంగా నిధులను కేటాయించడం లేదని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని హామీనిచ్చి, దాదాపు ఏడు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ కూడా ఆ పథకాన్ని నెరవేర్చలేదన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమానికి బడ్జెట్ లో నిధులు కేటాయించలేదన్నారు. దాదాపు 3 వేల కోట్ల రూపాయలకు పైన ఉన్న పెండింగ్ స్కాలర్షిప్‌లు, ఫీజు రియంబర్స్మెంట్ లను విడుదల చేయకుండా కేవలం 19వేల కోట్ల నిధులను విద్యారంగానికి కేటాయించడం సరైన ఆలోచన కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండెల్లి కళ్యాణ్ కుమార్, జాలపల్లి మనోజ్ కుమార్, కుర్ర రాకేష్ నాయకులు సాధిక్, వేణు, సచిన్, సంసోను, శశి, విగ్నేష్, అవేజ్, రాంచరణ్, నవోజ్రల్ తదితరులు పాల్గొన్నారు.




## రిసెప్షన్ అధికారులు సంతృప్తికర సేవలందించాలి

### సిపి ఎల్ సుబ్బరాయుడు




కరీంనగర్ బ్యూరో,ఫిబ్రవరి 08(మనం న్యూస్ ): పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా రిసెప్షన్ అధికారులు సేవలందించాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు అన్నారు. ఫిర్యాదుదారులకు కనీస మర్యా దనిచ్చి వారికి కేటాయించిన సీట్లలో కూర్చోబెట్టి సమస్యలను ఓపికగా ఆలకించి, సత్వరం పరిష్కారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు.పోలీస్ స్టేషన్లలోని రిసెప్షన్ కేంద్రాలలో పనిచేస్తున్న పోలీసు అధికారులకు శిక్షణ కార్యక్ర మం బుధవారంనాడు కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు మాట్లాడుతూ రిసెప్షన్ కేంద్రాల్లో పనిచేస్తున్న అధికారులు అన్నివర్గాలకు చెందిన ప్రజల ఫిర్యాదులపై సత్వరం స్పందిస్తూ వేగవంతంగా వారి సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏరోజుకు సంబం ధించిన వివరాలను ఆరోజు అప్లోడ్ చేయాలని చెప్పారు. టెక్నాలజీ వినియోగాన్ని పెంపొందించుకునేందుకు ప్రాధాన్యత నివ్వాలని పేర్కొన్నారు. సమర్థవంతమైన సేవల ద్వారానే గుర్తింపు లభిస్తుందని, ప్రతి పోలీసు పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించేందుకు క్రమశిక్షణతో మెదులుతూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి (పరిపాలన) జి చంద్రమోహన్, ఏసిపి కాశయ్య, కరీంనగర్ రూరల్ సిఐ విజ్ఞాన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యా రంగానికి తక్కు వగా నిధులు కేటాయించడా న్ని నిరసిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యం లో నగరంలోని తెలంగాణ చౌక్‌లో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శనిగరపు రజనీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. శాతవాహన యూనివర్సిటీలో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. శాతవాహన యూనివర్సిటీకి సరిపడా బడ్జెట్ కేటాయించకపోవడం చాలా బాధాకరమైన అన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులు అద్దె భవనాల్లో అనేక సమస్యలతో సతమతం అవుతున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను 3వేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ లో కేటాయించిన నిధులు యూనివర్సిటీలోని ఉద్యోగుల జీతాలు ఇవ్వడానికి కూడా సరిపోదన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమల్లోకి తెస్తమని చెప్పిన మన ఊరు-మనబడి పేరుతో పాఠశాల లను అభివృద్ధి చేస్తామని చెప్పిన ప్రభుత్వం పోయిన సంవత్సరం బడ్జెట్ లో కూడా ఆ పథకానికి ప్రత్యేక కేటాయింపులు చేయలేదని, ఈ కారణంగానే ఆ పథకం పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోలేదని రజనీకాంత్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ పై తిరిగి సమీక్షించి, తగిన మొత్తం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గజ్జెల శ్రీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి కాంపెల్లి అరవింద్, జిల్లా కమిటీ సభ్యులు నాగుల శివ , శ్రీవాణి నాయకులు కిషోర్, అశోక్, సందేశ్, రాకేష్, మహేష్, సురేష్, రాజకుమార్, వర్షిత్, సాహిత్య, మౌనిక, రమ్య, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## బి.ఎస్.పి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

తిమ్మాపూర్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్)కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ తిమ్మాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బీసీ జనగణన చేయాలని బీసీ రిజర్వేషన్లు 27 శాతం నుండి 52 శాతానికి పెంచాలని కోరుతూ కోటి సంతకాల సేకరణ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ మాతంగి అశోక్ హాజరై మాట్లాడుతూ అన్ని రంగాల్లో ఉన్న వెనుకబడి ఉన్న బీసీల బ్రతుకులు మారాలంటే బిసి రిజర్వేషన్లు 27 శాతం నుంచి 52 శాతం పెంచినప్పుడు మాత్రమే బాగు పడతాయన్నారు.మొదటి నుండి బీసీల అభివృద్ధి కొరకు బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్సిరాం పోరాటం చేయడం జరిగిందన్నారు.ఆర్ఎస్పి ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీల రిజర్వేషన్లు 27 శాతం నుంచి 52 శాతం పెంచాలని కోటి సంతకాల సేకరణ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ కుమ్మరి సంపత్, నియోజక వర్గ ఉపాధ్యక్షులు మాతంగి మల్లేశం, మండల అధ్యక్షుడు గుర్రం సత్యనారాయణ పద్మశాలి, మండల ఉపాధ్య క్షుడు వద్దిరాల అభిలాష్, తిమ్మాపూర్ సెక్టార్ అధ్యక్షులు వేల్పుల పోచయ్య యాదవ్, కార్యకర్తలు బరిగేలా మహేందర్, కనకం ప్రదీప్, చిలకం రాజు, పాల్గొన్నారు.

# సింగరేణిలో డంఫర్ ఆపరేటర్లకు శిక్షణ తరగతులు



గోదావరిఖని, ఫిబ్రవరి 08(మనం న్యూస్): సింగరేణి ఆర్జీవన్ ఏరియాలో నిరుద్యోగ యువతకు ఓపన్ కాస్టలలో డంఫర్,ట్రక్ ఆపరేటర్లకు శిక్షణ తరగతులను బుధవారం జవహర్‌లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో ఆర్జీవన్ జిఎం నారాయణ ప్రారంభించారు. ఈసందర్బంగా జీఎం మాట్లాడుతూ వోల్వో డంఫర్,ట్రక్ శిక్షణను ప్రత్యేకించి హెవి డ్రైవింగ్ లైసెన్స్ అర్హత గల నిరుద్యోగ యువతకు ఉపాధి,జీవనోపాధి కల్పించుటకు సింగరేణి సంస్థ సియస్ఆర్ నిధుల ద్వారా వివిధ ఏరియాల నుండి ఎంపికైన వారికి టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్ (టిటిసి) ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అర్హతగల అభ్యర్థులను ఎంపిక చేసి మూడు బ్యాచులకు 151మందిని ఎంపిక చేశారు. అలాగే ప్రస్తుతం ఇప్పుడు 54మందిని శిక్షణ ఇస్తున్నామని, వీరికి 18రోజులు యంవిటిసి నందు బేసిక్ ట్రేనింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. 12రోజులు ప్రాక్టికల్ శిక్షణలో భాగంగా మెళకువలు నేర్పించి, శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన వెలిపారు. ఇట్టి శిక్షణ పూర్తైయిన తదుపరి 46రోజుల పాటు ఆన్‌ది జాబ్ ట్రేనింగ్ అనగా ప్రతి ఒక్కరూ స్వతహాగా వోల్వో డ్రైవింగ్ చేయడం జరుగుతుందని, ఇట్టి రేర్చుకున్న వారికి చివరలో 2రోజుల ఫీడ్‌బ్యాక్ క్లాసులు నిర్వహించి అర్హత గల అ భ్యర్థులను వోల్వో ఆఫరేటర్ గుర్తింపు సర్టిఫికెట్స్ అందజేయ బడతాయని తెలిపారు. ఇట్టి శిక్షణ పొందు యువత భవిష్యత్తులో ఆఫరేటర్స్‌గా స్థిరపడి జీవనోపాధి పొందాలని ఆయన సూచించారు. ఈకార్య6కమంలో టీబీజీకేస్ ఉపాధ్యక్షులు గండ్రా దామోదర్‌రావు, సీఎం ఓపి అధ్యక్షులు సొనగోటి శ్రీనివాసు,య స్ఓటు జీయం యం రాంమోహన్, డజియం పర్సనల్ సీహెచ్ లక్ష్మీనారాయణ,టిటిసి డిజియంవై వెంకటరమణ,వోల్వో కంపెనీ నేషనల్ సేల్స్ మేనేజర్ ఆశీర్వాద్ ఓజా తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని వ్యక్తి మృతి



హుజూరాబాద్‌రూరల్,ఫిబ్రవరి 08,(మనం న్యూస్) : మండలంలోని కనుకులగిద్దె గ్రామంలో ఓ వ్యక్తి ఉరేసుకొని మృతి చెందినట్లు గ్రామస్థులు, పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్ర లక్ష్మీనారాయణ(56) అనే వ్యక్తి గ్రామంలో కిరాణం షాపు నడుపు కుంటూ జీవిస్తున్నాడు. అతనికి ఎర్ర విష్ణువర్ధన్, ఎర్ర వంశీకృష్ణ ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు వివాహం చేసుకొని ప్రైవేట్ జాబ్ చేస్తూ స్థిరపడగా.. చిన్న కుమారుడు ఎర్ర వంశీకృష్ణ ప్రైవేట్ బ్యాంకులో పనిచేస్తూ ప్రేమ వివాహం చేసుకున్నాడు. చిన్న కుమారుడి వైవాహిక జీవితంలో ఇబ్బందులు రావడంతో ఎర్ర లక్ష్మీనారాయణ తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. సమస్య పరిష్కారం కాకపోవడంతో తీవ్ర మనోవేధనకు గురై ఇంట్లో ఎవ రూ లేని సమయంలో ఈ నెల 7న సాయంత్రం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా.. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. చిన్న కుమారుడి వైవాహిక జీవితంలో వచ్చిన ఇబ్బందుల మూలంగానే తన భర్త మృతి చెందినట్లు మృతుడి భార్య విజయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## డిగ్రీ పలితాలలో గాయత్రి డిగ్రీ, ఫీజీ కళాశాల విద్యార్థుల ప్రతిభ




పెద్దపల్లి, ఫిబ్రవరి 08(మనం ప్రతినిధి): పెద్దపల్లి శాతవాహన యూనివర్సిటీ మూడవ, ఐదవ సెమిస్టర్ డిగ్రీ పలితాలలో గాయత్రి డిగ్రీ మరియు ఫీజీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటిలో స్థాయిలో అత్యుత్తమ పలితాలు సాధించారు. బీఎస్సీ బీకాం విభాగంలో రాధారపు శైలజ 9.53, సుల్తానా 9.37, కూన పల్లవి 9.33, శాగుప్త నాజ్ 9.32, చాతరాజు రుచిత 9.25,కొలిపాక మనస్విని 9.11,దన్నమనేని అక్షిత 9.11,తీగల సందీప్ కుమార్ 9.10, కలవేని కొమలత 9.09,ఐద అంజలి 9.05 మార్కులు సాధించారు. 8.0జిపిఏపైన 137 మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ఆధినేత అల్లెంకి శ్రీనివాస్,ప్రిన్సిపాల్ జే.రవీందర్,అధ్యాపకులు అభినందించారు.

## రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కందుకూరి ప్రకాష్‌రావు



పెద్దపల్లి,ఫిబ్రవరి08(మనం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సుల్తానాబాద్‌కు చెందిన కందు కూరి ప్రకాష్‌రావు (పెద్దన్న)ను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు వింజమూరి రాఘవచారి, ప్రధాన కార్యదర్శి చేపూరి వెంకటస్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్వర్ణకార సంఘంకు చేస్తున్న సేవలను గుర్తించి వీరిని నియామకం చేసినట్లు అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. ఈసందర్బంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్వర్ణకార సంఘ భవనంలో జరిగిన పెద్దపల్లి జిల్లా మొట్టమొదటి పాలకవర్గ సమావేశంలో నూతనంగా నియమితులైన కందుకూరి ప్రకాశ్‌రావుకు పెద్దపల్లి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు, పాలక వ ర్గం నియామక పత్రం అందజేసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించిన అద్యక్షులు వింజమూరి రాఘవాచారి, ప్రధాన కార్యదర్శి చేపూరి వెంకటస్వామిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రంగు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు రాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు బసవపాత్రుని వెంకటనర్సయ్య, జిల్లా కోశాధికారి కనపర్తి భాస్కరాచారి,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపర్తి నరహరి,పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు విజయగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొని అభినందించార.



## బీసీల రిజర్వేషన్ పెంపుకై కోటి సంతకాల సేకరణ



హుజూరాబాద్‌టౌన్,ఫిబ్రవరి 08,(మనం న్యూస్) : రాష్ట్రంలోని బీసీలకు 27 శాతం నుంచి 52 శాతానికి రిజర్వేషన్‌లు పెంచాలని కోరుతూ బీఎస్పీ పార్టీ ఆద్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌక్ సమీపంలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో నాయకులు రామ్ శ్రీనివాస్, దుడ్డ సమ్మయ్య, బండారు సదానందం, మేకల రవీందర్, మిడిదొడ్డి స్వప్న,మారపల్లి మొగిలయ్య, కవ్వంపల్లి లలిత, మంద సమ్మయ్య, గరవేణి శ్రీకాంత్, సంధ్యల వెంకన్న తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సర్పంచ్‌కు గాయాలు



హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 08,(మనం న్యూస్) : పట్టణ శివారులోని కొత్తపల్లి వ్యవసాయ మార్కెట్ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని మాందాడిపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ ఎల్లయ్య తన ద్విచక్ర వాహనంపై హుజూరాబాద్‌కు వస్తున్న క్రమంలో వెనుక నుంచి ఓ టాటా గూడ్స్ వాహనం ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## కాట్రపల్లిలో పాము కాటుతో వ్యక్తి మృతి



హుజూరాబాద్‌రూరల్,ఫిబ్రవరి 08 ,(మనం న్యూస్) : మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ఓ వ్యక్తి పాము కాటుతో మృతి చెందినట్లు గ్రామస్థులు, కుటుంబ సభ్యులె తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గంగారపు రాజయ్య(55) అనే వ్యక్తి గ్రామంలో కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు.ఈ క్రమంలోనే గ్రామంలో కోళ్లపారమ్‌లో కూలీ పనికి వెళ్లగా పాటుకాటుకు గురయ్యాడు. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించే క్రమంలోనే మృతి చెందాడు. మృతుడికి భార్య ఈశ్వరమ్మ, నలుగురు కుమార్తెలు ఉన్నారు.

## సీనియర్ పాత్రికేయున్ని పరామర్శించిన ఎమ్మెల్యే



మంథని, ఫిబ్రవరి 08 మనం న్యూస్ : ప్రమాదవశాత్తు కాలు ఫ్యాక్చర్ అయి హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లోచికిత్స పొందుతున్న పొందుతున్న మంథని సీనియర్ ఈనాడు పాత్రికేయులు కొమురోజు మారుతిని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మారుతి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకోని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు కోరారు.

## సహకార శాఖ ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ



కరీంనగర్ కలెక్టరేట్ ఫిబ్రవరి 8 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా సహకార నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీని బుధవారం జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాన్-గెజిటెడ్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ జలాలుద్దీన్ అక్బర్, జిల్లా సహకార అధికారి సి.శ్రీమాల, కరీంనగర్ జిల్లా టిఎన్జీవోల అధ్యక్షులు మారం జగదీష్, ప్రధాన కార్యదర్శి దారం శ్రీనివాస్ రెడ్డి, రాజేష్ భరద్వాజ్, జిల్లా ఆడిట్ అధికారి సిహెచ్.మనోజ్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ అసోసియేషన్ ఉద్యోగులు కరణ్ కుమార్, జమునా రాణి, శైలజ, స్వర్ణలత, బి.రాములు, లక్ష్మణ చారి, ప్రతాప్ రావు, అహ్మద్ అలీ, తెలంగాణ సహకార శాఖ నాన్-గెజిటెడ్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ కె.అనిల్ కుమార్, సెక్రటరీ ఎస్.ప్రీతిపాల్ సింగ్, ఎన్. మనోజ్, కోశాధికారి రామచంద్రు, నాయకులు రాజమౌళి, తిరుమలరావు, నిర్మల, కావ్య, మహమ్మద్ అలీ, సయ్యద్ సాజిత్ పాష, వనజ, లత, సుధా, హసీనా, తాసీన్ సుల్తానా, సైదాబేగం, రమ్య, రూపేష్, సుధాకర్, సహకారశాఖ రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 8, (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అధ్యక్షతన జిల్లాలోని రా రైస్ మిల్లర్లతో వానాకాలం 2021-22 సీజన్ కి చెందిన సిఎంఆర్ బియ్యం సరఫరాపై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖీమ్యానాయక్ మాట్లాడుతూ 2021-22 ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 2లక్షల67వేల158.360 టన్నుల వరి ధాన్యం మిల్లర్లకు ఇవ్వగా, మొత్తం లక్షా78వేల996.101 టన్నుల సిఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉందన్నారు. ఇప్పటివరకు మొత్తం లక్షా44వేల550 టన్నుల సిఎంఆర్ బియ్యం సరఫరా చేశారన్నారు. మిగిలిన 34వేల446 టన్నులు ఈ నెల 28వ తేదీలోగా సిఎంఆర్ బియ్యం అందచేయాలని మిల్లరుకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఎస్.జితేందర్ రెడ్డి, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ జితేంద్ర ప్రసాద్, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం మండలాధ్యక్షులుగా వినోద్



కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 08 (మనం న్యూస్): బిసి సంక్షేమ సంఘం కోరుట్ల మండల అధ్యక్షులుగా జోగిన్‌పల్లికి చెందిన భూమి వినోద్‌ను నియమిస్తున్నట్లు బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ ప్రకటించారు. హైదరాబాద్‌లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశం సందర్భంగా జాతీయ అధ్యక్షులు ఆర్.కష్ణయ్య ఆదేశాల మేరకు, రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీపతి రమేష్ సూచనల మేరకు వినోద్‌ను మండల అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భూమి వినోద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండలాధ్యక్షునిగా నియమించిన బిసి సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో బిసి సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# హాత్ సే హాత్ జోడోలో

# ప్రజల సమస్యలు వెల్లువెత్తుతున్నాయి

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది

### : నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్‌రెడ్డి



కొత్తపల్లి, ఫిబ్రవరి 8 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న హాత్ సే హాత్ జోడో పాదయాత్ర సందర్భంగా ప్రజల సమస్యలు వెల్లువెత్తుతున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ శివారు ప్రాంతమైన వల్లంపహాడ్‌లో నిర్వహించిన హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు తిరుగుతూ రాహుల్ గాంధీ సందేశంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల పై చార్జి షీట్ కరపత్రాలు పంపిణీ చేశారు. పాదయాత్రలో అనేక మంది ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలు కాంగ్రెస్ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శివారు ప్రాంతాల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని పేర్కొన్నారు. అభివృద్ధి దేవుడెరుగు కార్పొరేషన్ లో కలవడం వల్ల ఉపాధి హామీ పథకం వర్తించకుండాపోయిందని పనులు, ఉపాధి లేక అవస్థలు పడుతు న్నామని ప్రజలు వాపోతున్నారని పేర్కొన్నారు. ఇంటి పన్నులు రెండింతలయ్యాయని, అభివృద్ధి మాత్రం శూన్యమని ప్రజలు వాపోతున్నారని కోమటిరెడ్డి అన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ళ హామీ బూటకమమని తేలిపోయిందని ప్రజలు వ్యతిరేకత వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూన దామోదర్, ఒడ్నాల సురేందర్, గుండాటీ శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, దండి రవీందర్, పొరండ్ల రమేష్, ఎండి.చాంద్, ముక్క భాస్కర్, షభాన మహమ్మద్, ముల్కల కవిత, అగ్గడి శారద, మెతుకు కాంతయ్య, కీర్తి కుమార్, షేక్ శేహెన్షా, నదీం, అష్రాఫ్, అజ్మత్, కమల్, ఇమామ్, జిలకర రమేష్, వొడ్నాల మురళి, మల్క రవి, రాజయ్య, మల్లయ్య, కమల్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## డిఫెన్స్ ఉద్యోగ అభ్యర్థులకు

# అవగాహన సదస్సు




కరీంనగర్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్): కరీంనగర్ లోని ఎస్వీజెసి ద్రోణాచార్య డిఫెన్స్ ఎడ్యుకేషన్ అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్వీజెసి జూనియర్ కళాశాల ప్రాంగణంలో బుధవారం డిఫెన్స్ ఉద్యోగాలకు సన్నద్ధమవుతోన్న అభ్యర్థులకు అగ్నిపథ్ స్కీంలో వచ్చిన నూతన మార్పుల గురించి అవగాహన సదస్సు, మెడికల్ పరీక్షలు నిర్వహించారు. కరీంనగర్ అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్, టీఎన్జీవోల సంఘం అధ్యక్షులు మారం జగదీష్ ముఖ్య అతిథులుగా హాజరైన ఈ సమావేశంలో సుమారు 180 మంది విద్యార్థులు, అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యువతలో దేశభక్తిని పెంపొందించడానికి , యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవడానికి అగ్నిపథ్ స్కీం ఎంతగానో దోహదపడుతుందన్నారు. తెలంగాణలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం జిల్లా కార్యదర్శి దానం శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ డిస్ట్రిక్ట్ కానిస్టేబుల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పులి నగేష్ గౌడ్, ఎస్వీజెసి కళాశాలల యజమాన్యం మహిపాల్ రెడ్డి, రాంరెడ్డి, సంతోష్ రెడ్డి, హరికృష్ణ, వరప్రసాద్, ద్రోణాచార్య అకాడమీ డైరెక్టర్లు లెంకెల మహిపాల్ రెడ్డి, పల్లె రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఉత్సాహంగా

# స్పోర్ట్స్ కార్నివాల్



కరీంనగర్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్): స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్‌నెక్ట్స్‌లో వార్షిక ప్రణాళికలో భాగంగా బుధవారం నిర్వహించిన స్పోర్ట్స్ కార్నివాల్ ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు ఖో-ఖో, కబడ్డీ, త్రోబాల్, వాలీబాల్, పుట్‌బాల్, నెట్‌బాల్, మ్యూజికల్ చైర్, చెస్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్, పరుగు పందెం, టెన్నికాయిట్ తదితర క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడల వల్ల మానసికోల్లాసం, దేహధారుడ్యమే కాకుండా ఐక్యత ఏర్పడి శాంతియుత వాతావరణానికి దోహదం చేస్తుందన్నారు. తల్లిదండ్రులు భాధ్యతాయుతంగా పిల్లలకు ఇష్టమైన క్రీడారంగంలో నిపుణులచే శిక్షణ ఇప్పిస్తూ వారికి తగిన వనరులను అందించాలని సూచించారు. రోజు కనీసం రెండు గంటల పాటు క్రీడలకు సమయం కేటాయించాలని చెప్పారు. తమ విద్యాసంస్థల్లో క్రీడలకు చాలా ప్రాధ్యానతనిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు క్రీడల పట్ల ఆసక్తి కనబర్చడమే కాకుండా అందులో పాల్గొని విజయం సాధిం చాలని చెప్పారు. నేడు చాలా మంది క్రీడలకు దూరమవడం వలన మానసిక, శారీరక అభివృద్ధిని సాధించలేక పోతున్నారని తద్వారా ఎన్నో ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారని కావున ప్రతిఒక్కరు కనీస అర్హతగా క్రీడలలో పాల్గొని విశ్వాసాన్ని పెంపొందించుకోవాలని కోరారు. విద్యార్థులను వివిధ విభాగాలుగా విభజించి వివిధ క్రీడా పోటలను నిర్వహించడం జరిగినదని విద్యార్థులందరిని పలు విభాగాలుగా విభజించి వారికి ఇష్టమైన క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సాహం అందిస్తోన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, పిఇటిలు, తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టి02 క్వార్టర్స్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు



రామగిరి,ఫిబ్రవరి 08 మనం న్యూస్ : రామగుండం కమిషనరేట్ పరిధిలో గల రామగిరి పోలీస్ స్టేషన్ పరిధి నందు సెంటినారీకాలనీలో గల సింగరేణి టి 02 క్వార్టర్స్ ఏరియా నందు నిఘా నేత్రాల ప్రాముఖ్యత గురించి రామగిరి ఎస్సై,విపిఓ పిసి కుమార్ ప్రజలకు అవగాహన కల్పించగా, నిఘా నేత్రాలు 24 గంటలు పనిచేస్తూ నేరరహిత సమాజ నిర్మాణానికి ఎంతో తోడ్పడతాయని,గతంలో నిఘా నేత్రాలను ఉపయోగించి అతి తక్కువ సమయంలో నేరస్తులను గుర్తించి,నేరాలు జరగకుండా చూసిన సంఘటనల గురించి ప్రజలకు వివరించగా మేము కూడా మా ఏరియా నందు సీసీ కెమెరాలు ఏర్పాట్లు చేసుకుంటామని తెలిపి బుధవారం టి 02 క్వార్టర్స్ టి 02 – 168 నుండి టి 02 – 200 నెంబరులు గల వారందరు కలిసి రెండు కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వారందరికీ రామగిరి ఎస్సై కటికె రవి ప్రసాద్ అభినందనలు తెలిపారు.

## బేగంపేట్ గ్రామంలోని నాటుసారాయి (గుడుంబా) తయారు చేసే ఇళ్లపై తనిఖీలు



రామగిరి,ఫిబ్రవరి 08 మనం న్యూస్ : బుధవారం రోజున అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్,ఎక్సైజ్ అధికారి విజయ్ భాస్కర్‌రెడ్డి ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఆర్,టు క్యా నాయక్ ఆధ్వర్యంలో రామగిరి మండలంలోని బేగంపేట్ గ్రామంలోని నాటుసారాయి (గుడుంబా) తయారు చేసే ఇళ్లపై దాడులు జరపగ బేగంపేట్ గ్రామానికి చెందిన రాచకొండ లక్ష్మణ్ ఇంటి వద్ద 04 లీ.నారుసారాయిని,10 కేజీల బెల్లాన్ని,40 కేజీల పటిక (ఆలుమ్) ని స్వాదీనం చేసుకొని బేగంపేట్ గ్రామానికి చెందిన రాచకొండ లక్ష్మణ్‌పై చట్టరీత్యా కేసు నమోదు చేసినట్లు అదేవిధంగా బేగంపేట్ గ్రామానికి చెందిన రాచకొండ సాగర్‌ను రామగిరి మండల తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సిఐజి.గురవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి దాడుల్లో ఎక్సైజ్ సిఐజి.గురవయ్య,డిటిఎఫ్ సిఐ వినోద్ రాథోడ్,ఎన్ఫోర్స్మెంట్ సిఐ విజయ్ కుమార్,మంథని ఎస్ఐ సాయిరామ్,స్టేషన్ సిబ్బంది,డిటిఎఫ్ సిబ్బంది,ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు. నాటుసారాయి (గుడుంబా) తయారు చేసిన అమ్మిన వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి కటిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎక్సైజ్ సిఐ తెలిపారు.

## జగిత్యాల జిల్లా కలెక్టర్ కలిసిన జిల్లా వక్ఫ్ ప్రొటెక్షన్ మెంబర్ సయ్యద్ ఆసిఫ్



ధర్మపురి,ఫిబ్రవరి 08 మనం న్యూస్ : జగిత్యాల జిల్లా నూతన కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చిన జగిత్యాల జిల్లా వక్ఫ్ ప్రొటెక్షన్ మెంబర్ సయ్యద్ ఆసిఫ్,ఇర్ఫాన్ తదితరులు ఉన్నారు.

## ఓటరు లిస్టులో పేర్లు ఉన్నవారికి ఆధార్ కార్డ్ అనుసంధానము చేయుట గురించి సమావేశం



రామగిరి,ఫిబ్రవరి 08 మనం న్యూస్ : రామగిరి మండలములో సి.రాంమోహన్,తహసీల్దార్ ఆధ్వర్యములో ఓటరు లిస్టులో పేర్లు ఉన్నవారికి ఆధార్ కార్డ్ అనుసంధానము చేయట గురించి మండల ములోని రాజకీయ పార్టీల అధ్యక్షులతో సమావేశం నిర్వహించి ఓటరు కార్డు కలిగిన వారు అందరు వారి యొక్క ఓటరు కార్డు,ఆధార్ కార్డ్,మొబైల్ నెంబర్ సంబంధిత బిఎల్‌బి లకు ఇవ్వగలరని లేదా ఓటరు తన మొబైల్‌లో ఎన్‌విఎస్‌పి/వోటర్ హెల్ప్ లైన్ ఆప్లికేషన్ ద్వారా స్వంతంగా ఆధార్ కార్డ్ అనుసంధానము చేసుకోగలరని సమావేశము నిర్వహించారు. ఇట్టి కార్యక్రమములో మండల గిర్ధవార్డు రాజబాబు, సతీస్ కుమార్,పార్టీల తరుపున శంకేషి రవీందర్ (బీఆర్‌ఎస్), ముర్మురి శ్రీనివాస్(బిజేపి),చిందం మహేష్(కాంగ్రెస్),జనగామ రవికుమార్,(బిఎస్‌పి),ఇజ్జగిరి రాజు(బిఆర్ఎస్) పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులను ఆస్పత్రికి తరలించిన అడ్లూరి



ధర్మపురి,ఫిబ్రవరి 08 మనం న్యూస్ : ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు అదుపుతప్పి రోడ్డు ప్రమాదానికి గురికాగా ధర్మపురం నుంచి నాగారం వైపు వెళ్తున్న జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వయంగా బాధితుల ఇద్దరినీ హుటాహుటిన 108 వాహనాన్ని ఫోన్ చేసి పిలిపించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. అనంతరం ఆసుపత్రికి వెళ్లి బాధితుల వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు స్థానికులకు ఇవ్వాలి



కాల్వశ్రీరాంపూర్,ఫిబ్రవరి 08 మనం న్యూస్ : కాల్వశ్రీరాంపూర్ మండలం పాండవుల గుట్ట సర్వేనెంబర్ 597 లో నిర్మించినటువంటి 240 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను స్థానికులకే తప్ప ఇతరులకు ఇవ్వకూడదు అని గ్రామ ప్రజలు కోరారు. వివరాలకు వెళ్తే గ్రామప్రజలు మాట్లాడుతూ కాల్వశ్రీరాంపూర్ గ్రామంలో ఉన్నటువంటి బడుగు బలహీన ధనిక వర్గాలతో లేని వారు ఉన్నందున వారికి రేషన్‌కార్డు,ఆధార్ కార్డు కలిగి ఉండి స్థానికులకు డబుల్ బెడ్ రూమ్‌లను కేటాయించాలని వారు కోరారు. గత 2016 లో గ్రామసభ తీర్మానం ద్వారా ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో 50 మందికి కేటాయించ గా,మిగతా 190 ఇళ్లలో ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మార్వో లను విజ్ఞప్తి చేశారు. లేనిచో ధర్నాలు,రాస్తారోకలు చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు పాల్గొన్నారు.

## 200 మందికి ఉచిత మధుమేహ వైద్య పరీక్షలు



ధర్మపురి,ఫిబ్రవరి 08 మనం న్యూస్ : లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని పెద్దనక్కలపేట గ్రామంలో సుమారు 200 మందికి ఉచిత మధుమేహ పరీక్షలు నిర్వహించారు. లైన్స్ క్లబ్ ధర్మపురి అధ్యక్షుడు డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ఉచిత వైద్య పరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకోవానలి వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇందారపు రామకృష్ణ, జక్కు రవీందర్,పైడి మారుతి,డాక్టర్ సర్జరావు,మామిడాల రవీం దర్, కొండ వినయ్ కుమార్,రంగ హరినాథ్,ల్యాబ్ టెక్నీషియన్‌స గ్రామ సర్పంచ్ మొగిలి శేఖర్,పాలకవర్గ సభ్యులు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

**- అంగన్వాడి కేంద్రం నుండి ఇచ్చే ఆహార పదార్థాలు తినాలి**

**- సర్పంచ్ ఎడ్ల పద్మ-బాబు**



మంథని,ఫిబ్రవరి 08 మనం న్యూస్ : మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామం శ్రీరాములపల్లి అంగన్వాడీ కేంద్రంలోని అంగన్వాడి టీచర్ దువాసి శారథ ఆధ్వర్యంలో సర్పంచ్ ఎడ్ల పద్మ-బాపు చిన్న పాప చేత అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం నుండి పెట్టే పప్పు అన్నం,పాలు,గుడ్లు ఆహార పదార్థాలు గర్భిణీ స్త్రీలు ప్రతి రోజు వారీగా తినాలన్నారు. ఈ ఆహారం తీసుకోవడం వలన మీరు మీ పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.